క్లుప్తంగా

ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

మంగళగిరి: ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాలు జరిగితే ప్రాణనష్టం ఎక్కువగా ఉంటుందని, అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని రీజినల్ ఫైర్ అధికారి ఎంఏ జిలానీ తెలిపారు. చినకాకాని ఎన్నారై ఆసుపత్రిలో బుధవారం అగ్ని ప్రమాద నివారణ వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదం చోటు చేసుకున్నప్పుడు తొక్కిసలాట జరగకుండా ప్రాణాలను రక్షించడంతోపాటు పై అంతస్తులోని వారిని మెట్ల మార్గం ద్వారా ఎలా కిందికి తీసుకురావాలనే విషయంపై వివరించారు. కార్యక్రమంలో మంగళగిరి అగ్నిమాపక శాఖ అధికారి వెంకటేశ్వరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్టోపస్ అధికారులు, సిబ్బందికి వైద్య పరీక్షలు

గుంటూరు మెడికల్: అమరావతి హాస్పిటల్, ఫైన్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం వడ్డేశ్వరంలోని ఆక్టోపస్ ప్రధాన కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆక్టోపస్ అధికారులు, సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్యులు పరీక్షలు చేశారు. ముఖ్య అతిథులుగా ఎస్.రవిచంద్ర, ఎం.నాగేంద్రరావు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిబిరంలో సేవలందించిన డాక్టర్ వేణు నాదెళ్ల, డాక్టర్ శైలజ కేతినేని, డాక్టర్ వికాస్ కాట్రగడ్డ, డాక్టర్ ఎస్. శ్రీలేఖతో పాటు ఆసుపత్రుల వైద్య సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఆక్టోపస్ అడిషినల్ ఎస్పీలు కె.నగేష్ బాబు, కె.రామచంద్రమూర్తి, యూనిట్ డాక్టర్స్ టి.రత్నాకర్, జి. మంజువాణి పాల్గొన్నారు.

నర్సరీలకు అనుమతులు లేకుంటే చర్యలు

తాడికొండ: నర్సరీలకు అనుమతులు లేకుంటే కఠిన చర్యలు తప్పవని ఉద్యాన అధికారులు హెచ్చరించారు. తాడికొండ నియోజకవర్గంలో నారు పెంపకం చేపడుతున్న పలు నర్సరీలను బుధవారం ఉద్యాన అధికారులు పరిశీలించారు. తాడికొండ మండలం బండారుపల్లి, మేడికొండూరు మండలం మందపాడు, పేరేచర్ల గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం ఉద్యాన అధికారి బి.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ నర్సరీలకు ఉద్యాన శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రైతులకు నాణ్యమైన నారును అందించాలని, అధిక ధరలకు అమ్మరాదని ఆదేశించారు. నారు పెంచేందుకు తప్పనిసరిగా సస్యరక్షణ పద్ధతులు పాటించాలన్నారు. నారు పెంచే సమయంలో గ్రామంలోని రైతు భరోసా సిబ్బంది పరిశీలన తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో ఉద్యాన సహాయకులు శ్రీ విద్య, నివాస్, లలితారాణి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ఫిరంగిపురం: అంగన్‌వాడీ సహాయక పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో పి.ప్రసూన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుండాలపాడు బీసీ–2లో అంగన్‌వాడీ హెల్పర్, వేమవరం గ్రామకంఠ్రిక ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ హెల్పర్ పోస్టుకు అర్హులైన వారు ఈనెల 27లోగా ఫిరంగిపురం ప్రాజెక్టు కార్యాలయంలో తమ దరఖాస్తులు అందజేయాలని కోరారు.

నిరుద్యోగ సమస్య పెరుగుతోంది

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

తాడేపల్లిరూరల్ : దేశంలో నిరుద్యోగ సమస్య పెరుగుతోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని నులకపేటలో సీపీఎం, సీపీఐ ప్రచార భేరి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని టీడీపీ, జనసేన బీజేపీకి షాడో పార్టీలుగా పనిచేస్తున్నాయని విమర్శించారు. మోదీ ప్రభుత్వంలో అన్ని ధరలూ పెరిగాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వర్లు, నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కొట్టి కరుణాకరరావు, గాదె సుబ్బారెడ్డి, సోలా ముత్యాలరావు, శౌరి బర్తులం, దొంతిరెడ్డి విజయభాస్కరరెడ్డి, సిపిఐ నాయకులు మానికొండ దాంగే, తుడిమెల వెంకటయ్య, మునగాల రామారావు పాల్గొన్నారు.





ప్రగతికి జవాబుదారిగా

- ప్రజా సమస్యలపై దృష్టి సారించిన ఎమ్మెల్యే ఆర్కే
- సొంత ఖర్చులతో రోడ్ల నిర్మాణం
- 40 ఏళ్ల క్రితం ఏర్పడిన కాలనీల్లో గ్రావెల్ రోడ్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు


మంచికలపూడిలో నిర్మిస్తున్న రహదారి


ఈమని గౌడ పాలెంలో నిర్మిస్తున్న రహదారి

తాడేపల్లిరూరల్ : మంగళగిరి నియోజకవర్గంలోని దుగ్గిరాల మండల పరిధిలో పలు గ్రామాల్లో మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రజా సమస్యలపై దృష్టి సారించి సొంత ఖర్చులతో ఐదు గ్రామాల్లో బుధవారం రహదారుల నిర్మాణాన్ని చేపట్టారు. ప్రగతికి జవాబుదారిగా నిలుస్తున్నారు. మంచికలపూడి ఏడో వార్డు వాసులు ఇటీవల తమ ప్రాంతంలో రహదారులు లేవని, ఇప్పటి వరకు ఒక్క తట్ట మట్టి కూడా వేయలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్థానిక నాయకులతో మాట్లాడి గ్రామ పరిధిలోని ఐదు రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మంచికలపూడిలో ఒకటో వార్డులోనూ సరైన రహదారులు లేవని వార్డు మెంబర్ ఎమ్మెల్యే ఆర్కేకు వాట్సప్ మెసేజ్ చేయడంతో సచివాలయ ఇంజినీరింగ్ సిబ్బంది, సర్పంచ్‌తో మాట్లాడి 3 రహదారుల నిర్మాణం చేపట్టారు. ఈమని గౌడ పాలెంలోని ప్రజలూ తమ ప్రాంతంలో రహదారులు లేవని, మురుగునీరు రోడ్డుపైకి వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యేకు విన్నవించడంతో అక్కడ కూడా గ్రావెల్ రహదారుల నిర్మాణ పనులు ప్రారంభించారు. మోరంపూడి, తుమ్మపూడి, శృంగారపురం గ్రామాల్లోనూ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే చర్యలు చేపట్టారు. మొత్తం ఐదు గ్రామాల్లో సుమారు 20 రోడ్లకు రూ.25 లక్షల సొంత నిధులు ఖర్చుచేస్తున్నారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్కే వల్ల నా పదవికి న్యాయం చేయగలిగా



మంచికలపూడిలో శివారు ప్రాంతంలో రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నేను వార్డు మెంబర్‌గా గెలిచిన తరువాత ఎమ్మెల్యే ఆర్కే లక్ష రూపాయలు ఇవ్వడంతో నా వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో డస్ట్ పోయించాను. అయినా నీళ్ల నిలబడడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి సమస్యను తీసుకువెళ్ళడంతో నా వార్డులో రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఆయన రోడ్లు నిర్మించడం వల్ల వార్డు మెంబర్‌గా నాకు మంచి పేరు వచ్చింది.

– శంకర్, 1వ వార్డు మెంబర్, మంచికలపూడి

చెప్పిన రెండో రోజే రోడ్డు వేశారు



మంచికలపూడిలో రహదారులు సరిగా లేవని మా వార్డు మెంబర్ ద్వారా ఎమ్మెల్యే ఆర్కేను కలిసి విన్నవించుకున్నాం. స్పందించిన ఆయన తన సొంత ఖర్చులతో రెండు రోజుల్లో రోడ్డు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. మేము వెళ్లి వచ్చిన మరునాడే రహదారుల నిమిత్తం గ్రావెల్ తోలించారు.

– కొండలు, మంచికలపూడి

ప్రజా నాయకుడంటే ఇలా ఉండాలి



ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే స్పందించిన వాళ్లే మంచి నాయకులవుతారు. రహదారులు లేవని ఎమ్మెల్యే ఆర్కేను దుగ్గిరాల మండల కార్యాలయంలో కలిసి చెప్పాము. స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడారు. రోడ్లు నిర్మించేందుకు పరిపాలనా ఆమోదం కోసం సమయం పడుతుందని భావించి ముందు గ్రావెల్ రోడ్లు నిర్మించాలని, దానికి అయ్యే ఖర్చు తాను ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. ఆనందంగా ఉంది.

– మిలాప్, మోరంపూడి

అభివృద్ధి పనులు వేగవంతం

ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ హనుమంతరావు


చేనేత మగ్గం షెడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

మంగళగిరి: నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అధికారులకు సూచించారు. బుధవారం నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవితో కలిసి పరిశీలించారు. టౌలుత రాజీవ్ గృహకల్ప కాలనీ వద్ద నిర్మిస్తున్న చేనేత మగ్గం షెడ్లను పరిశీలించి నిర్మాణాలను ఈనెలాఖరుకు పూర్తి చేయాలని కోరారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో నిర్మించిన రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో చేనేత మగ్గం షెడ్లను నిర్మించడం సంతోషకరంగా ఉందని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పేర్కొన్నారు.

మండెపూడి పురుషోత్తంకు నివాళులు

నిడమర్రుకు చెందిన సీనియర్ దళిత నాయకులు మండెపూడి పురుషోత్తం విలువలతో కూడిన రాజకీయాలు చేసిన వ్యక్తి అని ఎమ్మెల్యే ఆర్కే కొనియాడారు. పురుషోత్తం పెద కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్కే పురుషోత్తం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సబ్ స్టేషన్ త్వరగా పూర్తి చేయాలి...

శ్రీలక్ష్మీ నృసింహస్వామి కాలనీ డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద నిర్మించనున్న సబ్ స్టేషన్ గ్రావెల్ పనులను బుధవారం ఎమ్మెల్యే ఆర్కే పరిశీలించారు. రూ.3.50 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో నిర్మాణం చేయనున్న విద్యుత్ సబ్ స్టేషన్ మెరక పనులను త్వరగా పూర్తి చేసి శంకుస్థాపనకు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, విద్యుత్‌శాఖ ఈఈ విజయ్‌కుమార్, డీఈఈ అక్కల సత్యనారాయణ, ఏఈ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో యువకుడి అరెస్ట్

తాడేపల్లిరూరల్ : గంజాయి కేసులో ఉండవల్లి సెంటర్‌కు చెందిన ఓ యువకుడిని బుధవారం తాడేపల్లి పోలీసులు అరెస్టు చేశారు. సీఐ శేషగిరిరావు కథనం ప్రకారం ఉండవల్లి సెంటర్ జాయిల్‌తోటకు చెందిన పొందలి వేణుగోపాలరావు (వేణు) చదువు మానేసి వ్యసనాలకు బానిసయ్యాడు. గంజాయి తాగుతూ, విక్రయిస్తూ ఉంటున్నాడు. తాడేపల్లి క్రైం బ్రాంచ్ పోలీసులు డొంకరోడ్లలో తనిఖీలు చేస్తున్న నేపథ్యంలో ఉండవల్లి శ్మశానం వెనుక భాగంలో తమను చూసి పారిపోతున్న వేణుగోపాలరావును అదుపులోకి తీసుకున్నారు. విచారణ చేయగా గంజాయి తాగుతున్నానని, భయమేసి పారిపోయినట్లు వెల్లడించాడు. గంజాయి ఎక్కడిదని అడగ్గా ఏజెన్సీ ఏరియా నుంచి తీసుకు వచ్చానని చెప్పాడు. ఆ గంజాయిని తన ఇంటి వెనుక ఓ మర్రిచెట్టు తొర్రలో పెట్టి అమ్ముతున్నట్లు అంగీకరించాడు. దీంతో అతని వద్ద కేజీన్నర గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేశామని, కోర్టుకు హాజరుపరిచామని సీఐ శేషగిరిరావు వివరించారు.

మా నమ్మకం జగనన్నే


8వ వార్డులో సంక్షేమ పథకాల పోస్టర్‌ను అందజేస్తున్న ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి


గుండాలపాడులో కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

- ఇంటింటా ఇదే నినాదం
- ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం

మంగళగిరి: నగర పరిధిలోని పలు వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. వార్డుల్లో నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొని ఇంటింటా తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి సర్వే నిర్వహించారు. నగరంలోని ఎనిమిదో వార్డులో జరిగిన కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ఇళ్లకు సీఎం జగన్ స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జంజనం వీరాస్వామి, నాయకులు తిరువీధుల కోటేశ్వరరావు, రాజ్యలక్ష్మి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. కాజలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొని ఇంటింటా తిరిగి సంక్షేమ పథకాలను వివరించి సర్వే నిర్వహించారు.

గుండాలపాడు గ్రామంలో..

ఫిరంగిపురం: మండలంలోని గుండాలపాడు గ్రామంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ –మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకుడు కె.వసంతరావు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. గృహాలకు జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో సైదా, జి.వెంకటేశ్వరు, పి.కోటేశ్వరరావు, టి.ఏసు, టి.మోషే, జి.నాగయ్య, గృహసారథులు పాల్గొన్నారు.

మహనీయుడు గౌతు లచ్చన్న

తాడేపల్లిరూరల్ : మండలంలోని ఇప్పటం గ్రామంలో బుధవారం సర్దార్ డాక్టర్ గౌతు లచ్చన్న వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గౌడ సంఘం ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ వాక రాంగోపాల్ విచ్చేశారు. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, వి.ఎం.రంగా, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాంగోపాల్ మాట్లాడుతూ గౌతు లచ్చన్న మహనీయుడని పేర్కొన్నారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షులు కంచర్ల కాశయ్య, గౌడ ప్రభ సంపాదకులు తాత సాంబశివరావు, మంగళగిరి నియోజకవర్గ గౌడ సంఘం నాయకులు పలగాని కోటేశ్వరరావు, పెదవడ్లపూడి మాజీ సర్పంచ్ చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, రేవేంద్రపాడు ఉప సర్పంచ్ మాదు నాగదుర్గ, శృంగారపురం ఉప సర్పంచ్ వి.వెంకటేశ్వరరావు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పుప్పాల సుబ్బారావు, మంగళగిరి శివాలయం అన్నదాన ట్రస్ట్ చైర్మన్ వాకా మంగారావు, గౌడ సంఘం పెద్దలు లచ్చి వెంకటేశ్వర్లు, లంకోతు రామచంద్రరావు, లచ్చి వెంకటేశ్వరరావు, లచ్చి మహేష్, వాకా గోపి, పామర్తి కోటేశ్వరరావు, ఏమినేని అర్జునరావు, శౌంతి సత్యనారాయణ, పంది శివయ్య, పలగాని చంద్రశేఖర్, పలగాని శివప్రసాద్, సువర్ణగంటి కోటేశ్వరరావు, మరీదు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

ఫిరంగిపురం: వేములూరిపాడు గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా మండల పరిషత్ కో–ఆప్షన్‌మెంబర్ షేక్.సుభాని ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ హబీబుల్లా పాల్గొని చీరలు పంపిణీచేశారు. కార్యక్రమంలో కోఆప్షన్‌మెంబర్ షేక్.సుబాని, షేక్.బాబు, సుల్తాన్‌బుడే పాల్గొన్నారు



నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి

ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి


శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎంపీ అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

మంగళగిరి: నియోజకవర్గ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి స్పష్టం చేశారు. రూ.7 కోట్లతో నగర పరిధిలోని పెదవడ్లపూడి–కాజ, దుగ్గిరాల మండలం చిలువూరుకు కొత్తగా నిర్మించిన బీటీ రోడ్లను బుధవారం అయోధ్యరామిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గత నాలుగేళ్లలో మంగళగిరి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి పర్చడంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) కృషి అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి సహకారం అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) మాట్లాడుతూ ప్రయాణికులతో పాటు రైతులకు ఇబ్బందులు తొలగించేందుకు రూ.7 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. మూడు గ్రామాల పరిధిలోని ప్రయాణికులు, రైతులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు తాము పండించిన పంటలను విజయవాడ, గుంటూరు, మంగళగిరి తదితర ప్రాంతాలకు తరలించేందుకు ఈ రోడ్డు ఉపయోగపడుతుందన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో కేంద్ర ప్రభుత్వం నిధులు 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం నిధులు 40 శాతం వెచ్చించి రోడ్లు నిర్మాణం చేయనున్నట్టు వివరించారు. సుమారు 10 కిలోమీటర్ల పొడవున నిర్మించిన ఈ రోడ్లపై నీటిపారుదలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా ఓ శ్లాబు కల్వర్టు, ఒక మీటర్ డయా కలిగిన ఆరు పైపు కల్వర్టులను నిర్మించామని పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణాలను మూడు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, దుగ్గిరాల జెడ్పీటీసీ మేకతోటి అరుణ, మంగళగిరి మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, దుగ్గిరాల మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ బాజి, దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి, రాష్ట్ర పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్ పారేపల్లి విజయలక్ష్మి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పలనాటి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు మునగాల మల్లేశ్వరరావు, బుర్రముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, ఈదుల మూడి డేవిడ్ రాజు, సంకె సునీత, మల్లవరపు సుధారాణి, థామస్ పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన జగనన్న

- 175 సీట్లు గెలుచుకోవడం ఖాయం
- వైఎస్సార్ సీపీ తాడికొండ అదనపు నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్
- కంతేరులో గడపప గడపకు మన ప్రభుత్వం


ప్రతి గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తున్న కత్తెర సురేష్‌కుమార్, నాయకులు

కంతేరు (తాడికొండ): ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 175 సీట్లలో విజయం సాధించడం ఖాయమని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ చెప్పారు. తాడికొండ మండలం కంతేరు గ్రామంలో బుధవారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరి సమస్యలు పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. సంక్షేమ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే సంక్షేమ పథకాలు అందిస్తున్నట్టు వివరించారు. అందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మిస్తున్నట్టు చెప్పారు. ప్రతి ఇంటి వద్ద విశేష ఆదరణ లభిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు దుష్ప్రచారానికి దిగుతున్నాయని, ప్రజలు ప్రతిపక్షాలను నమ్మే పరిస్థితి లేదని సురేష్‌కుమార్ చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గుడిమెట్ల జ్యోతి, ఎంపీటీసీ వలపర్ల కల్పన, సర్పంచ్ బెజ్జం మహేష్‌బాబు, పలువురు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

షాదీఖానా ప్రారంభోత్సవం


దుగ్గిరాలలో ముస్లింలతో కలసి ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)

తాడేపల్లిరూరల్ : దుగ్గిరాల గ్రామ పరిధిలోని పలు ప్రాంతాల్లో చేసిన అభివృద్ధి పనులను మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) బుధవారం రాత్రి పరిశీలించారు. ఎస్టీ కాలనీలో రామాలయం చుట్టూ రూ.7 లక్షలతో నిర్మించిన ప్రహరీ నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం దుగ్గిరాలలోని ముర్తుజానగర్‌లో ఉన్న బిలాస్ మసీదులో మౌజాన్ ఎస్కే కరీముల్లాతో కలసి పై భాగంలోని షాదీఖానాలో నిర్మించిన అదనపుషెడ్డును ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ రంజాన్ మాసంలో షాదీఖానా అదనపు షెడ్డు నిర్మించుకోవడం సంతోషమని పేర్కొన్నారు. అనంతరం మసీదు కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ఆర్కే పాల్గొన్నారు. ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి, జెడ్పీటీసీ మేకతోటి అరుణ, మార్కెట్‌యార్డ్ చైర్మన్ షేక్ బాజి, సర్పంచ్ బాణావత్ ఖుషీబాయి, వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే సుభాని, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ కొండూరు ముత్తయ్య, వీరయ్య, క్రాంతి, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మారెడ్డి మృతి తీరని లోటు

కంతేరు (తాడికొండ) : వైఎస్సార్‌సీపీ తాడికొండ మండల అధ్యక్షుడిగా పార్టీ విజయానికి కృషి చేసిన తియ్యగూర బ్రహ్మారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ తాడికొండ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. కంతేరు గ్రామంలో తియ్యగూర బ్రహ్మారెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సురేష్‌కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కంచుకోట కంతేరులో వైఎస్సార్‌సీపీ జెండాను రెపరెపలాడించడంతోపాటు, మండలం, నియోజకవర్గంలో పార్టీ విజయానికి కష్టపడ్డ వ్యక్తి బ్రహ్మారెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడిమెట్ల జ్యోతి, సర్పంచ్ బెజ్జం మహేష్‌బాబు, ఎంపీటీసీ వి.కల్పన పాల్గొన్నారు.

